హబ్సిగూడ, కాకతీయ నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మల్లాపూర్‌లో బతుకమ్మ ఉత్సవాలకు హాజరైన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

కోలాహలంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఉప్పల్ నియోజకవర్గంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నపిల్లలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడారు. కాప్రా, మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద మున్సిపల్ మైదానంలో, రామంతాపూర్, హబ్సిగూడ, తదితర ప్రాంతాల్లో బతుకమ్మలను ఆడి నిమజ్జనం చేశారు. మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద మున్సిపల్ మైదానంలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలకు ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మహిళలు కోటేశ్వరి, అండాలు, శోభ, లక్ష్మి, సుశీల, బీఆర్ఎస్ నాయకులు వాసుగౌడ్, కటార్ల భాస్కర్, బోదాసు లక్ష్మీనారాయణ, శివకుమార్ పాల్గొన్నారు.

– కాప్రా, మల్లాపూర్, రామంతాపూర్, అక్టోబర్ 22

రామంతాపూర్ ఆర్టీసీ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మలతో కాప్రా చెరువు వద్దకు తరలివెళ్తున్న మహిళలు

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని కోరుతూ డీఏఈ కాలనీ మసీదు మతపెద్దలు, మైనార్టీ నాయకుడు మహ్మద్ అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో ఆదివారం బండారిని కలిసి ఆశీర్వదించారు. అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని హజ్ హజ్రత్ సయ్యద్ మహ్మమద్ షర్వలి అల్లా ఖాద్రి రహమత్తుల్లా జోగల్ షరీఫ్ దర్గాకు సమర్పించే పవిత్ర చాదర్‌ను ప్రార్థన చేసి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, రహీం, రసూల్‌సాబ్, వికార్‌సాబ్, ఖాజా మోహినొద్దీన్, అలంపాషా ఖాద్రీ, జమీల్ అక్బర్, ముక్తార్‌షేక్ రహీం, అహ్మద్ ముస్తాక్ తదితరులు

– చర్లపల్లి, అక్టోబర్ 22

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉప్పల్ వెలుగుగుట్ట ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు దుర్గాపరమేశ్వరీ గా భక్తులకు దర్శనమిచ్చారు.

– ఉప్పల్, అక్టోబర్ 22

మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్‌లోకి చేరికలు

మల్లాపూర్ డివిజన్ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన 80 మంది కార్యకర్తలు ఎండీ అల్తాఫ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తండా వాసుగౌడ్, రాపోలు సతీష్, కటార్ల భాస్కర్, దయాకర్‌రెడ్డి, ఉస్మాన్, జబ్బార్, బాసిత్, తదితరులు పాల్గొన్నారు.

– కాప్రా/మల్లాపూర్, అక్టోబర్ 22

'ఉప్పల్' అభివృద్ధే లక్ష్యం

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, అక్టోబర్ 22 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని డీఏఈ కాలనీలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన సమావేశమై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతా ల్లో ఉన్న వాకర్స్ అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంత రం ఉప్ప ల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, సీఎం కేసీఆర్ ఉప్పల్‌ను అభివృద్ధి చేసేందుకు కోట్లాది నిధులు కేటాయించి పనులు చేపట్టి పూర్తి చేశారన్నారు. బీఆర్ఎస్ రూ పొందించిన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలు కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాఘవరెడ్డి, దశరథ్, పెంటయ్యగౌడ్, భాస్కర్ రెడ్డి, దశరథగౌడ్, శ్రీనివాస్, జనార్దన్ గౌడ్, బీఆర్ఎస్ నా యకులు బేతాల బాల్‌రాజు, రహీం, మట్లగిరి, రాజశేఖర్‌రెడ్డి, యాకయ్య, వెంకటహరి, బొడిగె రాజు, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్, డీఏఈ కాలనీలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి బండారి, నాయకుడు జితేందర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న పార్టీలో చేరిన యువకులు

గులాబీ జెండా ఎత్తిన యువత..

ఉప్పల్, అక్టోబర్ 22 : ఉప్పల్‌లో యువత గులాబీ పార్టీకి జైకొట్టారు. ఉప్పల్ బీఆర్ఎస్ నాయకుడు పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది యువకులు ఆదివారం ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరికల సందర్భంగా ఉప్పల్ సాయిరాంనగర్, సాయిబాబానగర్, విజయపురికాలనీ, శాంతినగర్ ప్రాంతాల నుంచి యువత భారీ ర్యాలీ చేపట్టారు. పార్టీ కార్యాలయానికి చేరుకున్న యువకులకు గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ..బీఆర్ఎస్‌పార్టీ ఉప్పల్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తుందన్నారు. ప్రజల ఆశీస్సులతో గులాబీ పార్టీ అభ్యర్థి విజయం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం వెంకన్నస్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డితో కలిసి ఆయన బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు చేపట్టారు. ఆయన వెంట నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, బద్దం భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. *– ఉప్పల్, అక్టోబర్ 22*

ఉప్పల్‌కు ఎన్నికల ఈవీఎంలు..

ఉప్పల్, అక్టోబర్ 22 : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ ఈవీఎం యంత్రాలు ఆదివారం ఉప్పల్‌కు చేరుకున్నాయి. ఈ మేరకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫస్ట్ రాండమేషన్ అనంతరం 508 బ్యాలెట్ యూనిట్లు, 508 కంట్రోల్ యూనిట్లు, 569 వీవీప్యాడ్‌లు కేటాయించగా, వాటిని రామంతాపూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలకు తరలించారు. వీటిని పోలీస్ ఎస్కార్ట్‌తో, రాజకీయ నాయకుల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి, సీల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య, తాసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, ఈఆర్ఓ శ్రీనివాసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు

చర్లపల్లి, అక్టోబర్ 22 : రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు యూటీఎస్ మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టామని చర్లపల్లి రైల్వే స్టేషన్ కమర్షియల్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో రైల్వే ప్రయాణికులకు యూటీఎస్ మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. రైల్వే ప్రయాణికులు రైల్వే టికెట్లు ఈజీగా పొందేందుకు యాప్‌ను రైల్వే శాఖ ప్రవేశపెట్టిందని, గంటల తరబడి లైన్‌లో వేచి ఉండకుండా వెంటనే రైల్వే టికెట్లు పొందవచ్చాన్నారు. ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని టికెట్లను ఈజీగా పొందవచ్చని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉచిత వైద్య శిబిరం.. మందుల పంపిణీ

చర్లపల్లి, అక్టోబర్ 22 : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి హర్షణీయమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్, చక్రీపురం శ్రీ చక్రీ విద్యానికేతన్ స్కూల్ లో జనవిజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి.. మందులు పంపిణీ చేశారు.